క్లుప్తంగా...

నేడు రాంపల్లి కేజీఆర్ కళాశాలలో జాతీయ సదస్సు

కీసర: నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి కేజీఆర్ కళాశాలలో బుధవారం ఉస్మానియా విశ్వవిద్యాలయం బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగంతో కలిసి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దేశ అభివృద్ధిలో వాటి పాత్ర అంశంపై జాతీయ సమ్మేళనం నిర్వహిస్తున్నారు. మహాత్మాగాంధీ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్, ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్, బాసర ట్రిపుల్ ఐటీ ఆర్‌జీయుకేటీ విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్, వివిధ విశ్వవిద్యాలయ ప్రతినిధులు, వివిధ కళాశాలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొంటారని కళాశాల డైరెక్టర్ పి.వి.రమణారెడ్డి, చైర్మన్ కె.గోవిందరెడ్డి తెలిపారు.

నియామకం

కీసర: దమ్మాయిగూడ మున్సిపాలిటీకి చెందిన నాగాయపల్లి శ్రీనివాస్‌ను బీఆర్‌ఎస్ మేడ్చల్ జిల్లా కార్మిక విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు మంగళవారం మంత్రి మల్లారెడ్డి, బీఆర్‌ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డిని నాగాయపల్లి శ్రీనివాస్ కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేతలు నారాయణ, ప్రభాకర్, రమణారెడ్డి, ఓర్సు రాములు తదితరులు పాల్గొన్నారు.

యూజీడీ పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న నాయకులు

మేడ్చల్: పట్టణంలోని మూడో వార్డులో మున్సిపల్ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ (యూజీడీ) నిర్మాణ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ దీపికనర్సింహారెడ్డి ప్రారంభించారు. వార్డులో డ్రైనేజీ నిర్మాణ పనలను కౌన్సిలర్ దేవరాజ్‌తో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పవన్‌కుమార్, వార్డు నేతలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న సర్పంచ్ వెంకటేశ్‌గౌడ్

ఘట్‌కేసర్: కొర్రెముల్ గ్రామానికి చెందిన చిప్పల మల్లయ్య అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. సర్పంచ్ వెంకటేశ్‌గౌడ్ మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం సర్పంచ్ సొంత డబ్బులు రూ.10 వేలు అందజేశారు. ఉప సర్పంచ్ రాజుముదిరాజ్, వార్డు సభ్యుడు ఆంజనేయులు, నాయకుడు రవి, సత్యనారాయణ, వెంకటేశ్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చెక్కును అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి

పోచారం: యమ్నంపేటకు చెందిన సుశీల రామ్‌దాస్‌కు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.లక్ష చెక్కును మంత్రి చామకూర మల్లారెడ్డి మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో పోచారం మున్సిపల్ చైర్మన్ కొండల్‌రెడ్డి, కౌన్సిలర్ చింతల రాజశేఖర్, బీఆర్‌ఎస్ పోచారం మున్సిపాలిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు జి.బాలేష్, నాయకుడు గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాలు ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి తదితరులు

కీసర: వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు నాగారం మున్సిపాలిటీ పరిధిలో మూడుచోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, కమిషనర్ వాణిరెడ్డి అన్నారు. ఈ మేరకు మున్సిపల్ పరిధిలోని రాంపల్లి, రాంపల్లిచౌరస్తా, మున్సిపల్ కార్యాలయం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాలను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, వెస్ట్‌గాంధీనగర్ కాలనీలో ఓల్టేజీ నివారణ నిమిత్తం కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆయన ప్రారంభించారు. కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిబా పూలే సేవలు మరువలేనివి

జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి



కలెక్టరేట్‌లో జ్యోతిబా పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి

సాక్షి, మేడ్చల్ జిల్లా: మహాత్మా జ్యోతిబా పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి అన్నారు. ఆడపిల్లలకు చదువు వల్లే సమాజంలో భరోసా.. గౌరవం ఉంటుందని భావించి, ఆ రోజుల్లోనే స్త్రీవిద్య కోసం ఆయన విశేష సేవలు అందించారన్నారని కొనియాడారు. మహాత్మా జ్యోతిబా పూలే 197వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా బీసీ సంక్షేమం, అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమం, అభివృద్ధి శాఖ జిల్లా అధికారి ఝాన్సీరాణి, లా ఆఫీసర్ చంద్రావతి, కలెక్టరేట్ ఏఓ వెంకటేశ్వర్‌రావు, కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షుడు వెంకటనర్సయ్య, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రమేష్, ఎంబీసీ సంఘం జిల్లా కన్వీనర్ భాస్కర్ ప్రజాపతి, జిల్లా బీసీ ప్రతినిధులు, జిల్లా అధికారులు, బీసీ సంక్షేమ వసతి గృహాల అధికారులు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయం ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో..



గుండ్లపోచంపల్లిలో మున్సిపల్ చైర్‌పర్సన్ మద్దుల లక్ష్మిశ్రీనివాస్‌రెడ్డి తదితరులు



మేడ్చల్‌లో నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ దీపికారెడ్డి, కౌన్సిలర్లు



ఘనాపూర్‌లో జీబ్లాక్ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, సర్పంచ్ గోపాల్‌రెడ్డి



జవహర్‌నగర్‌లో మేయర్ కావ్య, మహనీయుల ఉత్సవ కమిటీ సభ్యులు



జవహర్‌నగర్‌లో సామాజిక శాస్త్రవేత్త కంచె ఐలయ్య, మహనీయుల ఉత్సవ కమిటీ సభ్యులు



ఘట్‌కేసర్‌లో నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ పావనీయాదవ్



జవహర్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో మేయర్ కావ్య, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కమిషనర్ రామలింగం

రాఘవేంద్రనగర్‌లో 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్



ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న చైర్ పర్సన్ పావనీయాదవ్, ఏడీ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ మున్సిపాలిటీ 11వ వార్డు రాఘవేంద్రనగర్‌లో మున్సిపల్ చైర్ పర్సన్ పావనీ యాదవ్, ట్రాన్స్‌కో ఏడీ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ సతీశ్ కుమార్, వైస్ చైర్మన్ మాధవరెడ్డితో కలిసి 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో చాన్స్‌లర్ వెంకట్‌రెడ్డి, నేతలు శశికళ, పద్మారావు, రవీందర్, జహంగీర్, మాజీ ఎంపీటీసీ గోపాల్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు దేవేందర్‌ముదిరాజ్, రాధాకృష్ణముదిరాజ్, రాజు, మీసాల మల్లేశ్, రఫీక్, ప్రవీణ్ గౌడ్, ఉపేందర్, శ్రీశైలం, రంగారావు, సత్యనారాయణ, బాలయ్య, మల్లేశ్‌యాదవ్, నాగేశ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పిల్లలకు చేయూత



పరికరాలు అందజేస్తూ..

మేడ్చల్: మండలంలోని నూతన్‌కల్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్న పిల్లలు ఆడుకునేందుకు సెహగల్ ఫౌండేషన్ వారు పరికరాలను అందజేశారు. గ్రామంలో దాతల సహకారంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు సర్పంచ్ చిన్నోళ్ల కవిత జీవన్ తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రం కోసం ఫౌండేషన్ వారు పరికరాలు అందజేయడం హర్షణీయమని అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సురేష్ రెడ్డి, సీడీపీఓ ఉదయశ్రీ, సూపర్‌వైజర్ హైమావతి, కో ఆప్షన్ సభ్యురాలు రుక్సానా యూనస్ పాషా, ఉపసర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు షఫీ, స్వాతి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వం

బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రచార కార్యదర్శి జిల్లెల రవియాదవ్



ఇందిరానెహ్రూనగర్‌లో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేస్తున్న జిల్లెల రవియాదవ్

గౌతంనగర్: రాష్ట్రంలో బీసీలకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్యాయం చేస్తోందని ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రచార కార్యదర్శి జిల్లెల రవియాదవ్ అన్నారు. గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూనగర్‌లో మంగళవారం బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో పల్లెపల్లెకు ఓబీసీ–ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లెల రవియాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బీసీ విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ టైమ్‌కు రావడం లేదన్నారు. స్థానిక సంస్థల నుంచి శాసన సభ వరకు బీసీలకు సరైన ప్రాతినిధ్యం ప్రాధాన్యం లేదన్నారు. 50 శాతానికి పైగా ఉన్న బీసీ జనాభాకు లెక్క ప్రకారం 60 మంది బీసీలు ఉండాల్సిన తెలంగాణ అసెంబ్లీలో కేవలం 22 మందే ఉన్నారన్నారు. అందులో ముగ్గురికే మంత్రి పదవులు ఇచ్చారన్నారు. 0.4 శాతం మంది ఉన్న ముఖ్యమంత్రి సామాజిక వర్గానికి మాత్రం నాలుగు మంత్రి పదవులు ఉన్నాయన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీల సంఖ్య పరంగా 33 శాతం ఉండాల్సిన రిజర్వేషన్లను సైతం టీఆర్‌ఎస్ ప్రభుత్వం కావాలనే 15 శాతానికి తగ్గించిందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రాజ్యలక్ష్మీ, సునీతయాదవ్, శ్రవణ్‌కుమార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాలలింగం, రాష్ట్ర నాయకులు వాసంశెట్టి శ్రీనివాస్, జిల్లా నాయకులు ఈసం రాకేష్, డివిజన్ అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు, ప్రధాన కార్యదర్శి మాశెట్టి అనీల్, నాయకులు వీకే మహేష్, ఆర్‌కే. శ్రీనివాస్, విఠోభా, గౌలికర్ ఆనంద్, బండారు రవి, మణిరత్నం, సర్వేష్‌యాదవ్, ఈగ లావణ్య, జయమ్మ, మంజుల తదితరులు ఉన్నారు.

ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి



ఉపాధి హామీ కూలీలకు మిఠాయి తినిపిస్తున్న ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి

ఘట్‌కేసర్: కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల వేతనం రూ.240 నుంచి రూ.272లకు ఇటీవల పెంచింది. ఈ సందర్భంగా ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి ఏదులాబాద్ నర్సరీని మంగళవారం సందర్శించి ఉపాధి హామీ కూలీలను శాలువాతో సత్కరించారు. అనంతరం మిఠాయి తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి కల్పిస్తోందని, దీన్ని పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేశ్, ఉప సర్పంచ్ లింగేశ్వర్, ఎంపీటీసీ రవి, బీజేపీ స్థానిక శాఖ అధ్యక్షుడు కుమారస్వామి, నరేందర్‌రెడ్డి, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

మల్లారెడ్డి కళాశాలలో వైద్య శిబిరం



వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న విద్యార్థులు

మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మెయిన్ క్యాంపస్‌లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మెడ్ టోట్స్ డయగ్నోస్టిక్ సెంటర్ సహకారంతో మంగళవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ రామస్వామిరెడ్డి మాట్లాడుతూ కరోనా తర్వాత ప్రజలకు ఆరోగ్య జీవన విధానం, శుభ్రతపై అవగాహన ఏర్పడిందన్నారు. ఆధునిక జీవన విధానంలో ఒత్తిడికి గురవుతున్నందున చిన్న వయసులోనే అనేక ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, అనారోగ్యానికి గురయ్యాక అవస్థలు పడేకన్నా ముందుగానే ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం మంచిదన్నారు. శిబిరంలో పాల్గొన్న 1,500 మంది విద్యార్థులు, ఉద్యోగులకు రక్తపోటు, మధుమేహ, నేత్ర, దంత పరీక్షలు నిర్వహించినట్లు ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు శ్రీనివాస రజనీశ్, రాజారెడ్డి తెలిపారు.

వేతనాల పెంపునకు సహకరించాలని వినతి



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తూ..

అల్వాల్: వాటర్ బోర్డులో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు వేతనాల పెంపునకు సహకరించాలని కోరుతూ వాటర్ బోర్డు కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మిక ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు మంగళవారం ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుకు వినతి పత్రం అందజేశారు. వాటర్ బోర్డులో పనిచేసే కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులు చాలీచాలని వేతనాలతో బతకడం చాలా కష్టమన్నారు. రెండు సంవత్సరాలుగా అనేక పద్ధతుల్లో జీవో 14 సాధించుకునేందుకు కృషి చేస్తున్నా రావడం లేదన్నారు. వేతనాల పెంపులో ఏళ్ల తరబడి కాలయాపన కావడంతో కార్మికులంతా తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. 20వ తేదీ తర్వాత ఆందోళనలు, నిరవధిక సమ్మె చేయాలని యూనియన్ నిర్ణయించినట్లు చెప్పారు. తమ న్యాయమైన డిమాండ్లకు సహకరించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. యూనియన్ ప్రతినిధులు జి.రాంబాబు యాదవ్, పి.నారాయణ, వి.సంతోష్, రాజారత్నం, బి.క్రిష్ణకుమార్, పి.బాలసుందర్‌రాజు, ఎస్.క్రిష్ణ, పి.ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

వీధి జీవాల కోసం నీటి బౌల్స్

మల్కాజిగిరి: వీధి శునకాలు, ఇతర జీవాల దాహార్తిని తీర్చడానికి నీటి బౌల్స్ అందజేస్తున్నామని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. మంగళవారం విష్ణుపురి కాలనీలో బౌల్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీధి జీవాలకు ఆహారం అందుతున్నా తాగు నీరు లేక ఇబ్బందులకు గురవుతున్నాయన్నారు. జీహెచ్‌ఎంసీ తరఫున కాలనీల్లో నీటి బౌల్స్ అందజేస్తున్నామని ప్రజలు వాటిని ఉపయోగించి జీవాల నీటి ఎద్దడి తీర్చాలన్నారు. కార్యక్రమంలో వెటర్నరీ అధికారి వనజ, రాకేష్, వెంకట్, జగన్, బస్వరాజు, మురళీమోహన్ పాల్గొన్నారు.

లక్ష్మీగణపతి ఆలయంలో బ్రహ్మోత్సవాలు

అల్వాల్: కానాజీగూడలోని మరకత శ్రీలక్ష్మీ గణపతి ఆలయంలో మూడు రోజులుగా కొనసాగుతున్న ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం వైభవంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఉదయం నుంచి లక్ష్మీ గణపతి స్వామికి సుప్రభాత సేవ, విశేష అభిషేకాలు, హోమాలతో పాటు భక్తులచే మహా లింగార్చన, కుంబాభిషేకం జరిగాయి. సాయంత్రం ఆలయ నిర్వాహకులు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రీ ఆధ్వర్యంలో శాంతి కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అరం జ్యోతి, శ్రేయ, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి

అల్వాల్: అల్వాల్ జొన్నబండలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని నిలిపివేయాలని కోరుతూ మంగళవారం స్థానిక నాయకులు, బీజేపీ నాయకులు అల్వాల్ డీసీ నాగమణికి వినతి పత్రం అందజేశారు. కొంతకాలంగా అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. నిర్మాణాన్ని నిలిపివేసి ఆ స్థలంలో ప్రభుత్వ కార్యాలయాలు గానీ, ప్రజలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

దొంగతనానికి పాల్పడిన వ్యక్తి రిమాండ్

మేడ్చల్‌రూరల్: కారు డ్రైవర్‌గా పనిచేస్తూ యజమాని ఇంటికే కన్నం వేసి 11 తులాల బంగారు ఆభరణాలు దోచుకెళ్లిన వ్యక్తిని మంగళవారం మేడ్చల్ పోలీసులు రిమాండ్‌కు తరలించారు. ఏసీపీ వివరాల ప్రకారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని 13వ వార్డులో నివాసం ఉండే గ్యార రమేశ్(44) గౌడవెల్లి గ్రామ పరిధిలోని సాకేత్ విల్లాస్‌లో నివాసం ఉండే రిటైర్డ్ బీఎస్ఎన్ఎల్ ఉద్యోగి సుధాకర్ వద్ద కారు డ్రైవర్‌గా పనిచేస్తూ ఇంటి పనులు సైతం చూసుకునేవాడు. 6వ తేదీన ఇంట్లో వాళ్లంతా ఊరెళ్లాడు. దీంతో రమేశ్ ఇంటి తాళాలు పగులగొట్టి 11 తులాల విలువ చేసే బంగారు ఆభరణాలు దోచుకెళ్లాడు. డ్రైవర్ రమేశ్‌ను అదుపులోకి తీసుకొని విచారించి నిందితుడి వద్ద నుంచి బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకుని మంగళవారం రిమాండ్‌కు తరలించారు.

లోటస్ ల్యాప్‌లో స్నాతకోత్సవం

బోడుప్పల్: లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్‌లో మంగళవారం పీపీ-2, ఐదో తరగతి విద్యార్థులచే స్నాతకోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుంచే ఉన్నత విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. చదువుతోపాటు వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. మనిషికి గొప్ప సంపద చదువు అని, ఉన్నత చదువుతో పునాది వేసుకుని ముందుకు నడవాలన్నారు. వేడుకల్లో విద్యార్థుల నృత్యాలు ఆహూతులను అలరించాయి. అనంతరం విద్యార్థులకు సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి బోనాలు

రామంతాపూర్: ఓల్డ్ రామంతాపూర్‌లోని బొడ్రాయి సప్తమ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం కమిటీ ఆధ్వర్యంలో బోనాలు నిర్వహించారు. పలువురు మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి ఆశీర్వాదాలు పొందారు. కార్యక్రమంలో సర్వబాబు యాదవ్, సర్వే మురళీగౌడ్, రేవు నరసింహ, దయాకర్‌రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో విఫలం



పాదయాత్రలో నందికంటి

మల్కాజిగిరి: సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు, అధికారులు విఫలమవుతున్నారని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. మంగళవారం ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ కస్తూర్బానగర్, కృష్ణానగర్ కాలనీల్లో హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో మౌలిక వసతులు అధ్వానంగా ఉన్నాయన్నారు. మురుగు రోడ్లపై పారడమే కాకుండా దోమల బెడద కూడా ఎక్కువగా ఉందన్నారు. కార్యక్రమంలో ఉమేష్‌సింగ్, వెంకటేష్‌యాదవ్, సూర్యప్రకాష్, గుత్తి చందు, ఆంతోని, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తా



డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్

మల్లాపూర్: నాచారం ఓల్డ్ విలేజ్‌లోని డ్రైనేజీ సమస్యను పరిష్కారిస్తానని జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ అన్నారు. మంగళవారం స్థానికుల ఫిర్యాదు మేరకు నాచారం ఓల్డ్ విలేజ్‌లో కార్పొరేటర్ పర్యటించి డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. వారం రోజులుగా ఫిర్యాదు చేసినా అధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదని కార్పొరేటర్‌కు స్థానికులు మొర పెట్టుకున్నారు. నూతనంగా భూగర్భ డ్రైనేజీ నిర్మించే వరకు ఎక్కడా సమస్య లేకుండా చూడాలని సూపర్‌వైజర్ రాకేష్‌ను కోరారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ప్రేమ్ కుమార్, సాయిబాబా, కట్ట బుచ్చన్నగౌడ్, ఎల్లేష్, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

గుర్రపు డెక్కను తొలగించేందుకు చర్యలు



బండ చెరువును పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాజ్యలక్ష్మీ, ఎంటమాలజీ అధికారులు

మౌలాలి: వినాయక్‌నగర్ డివిజన్ బండ చెరువులో గుర్రపు డెక్క, దోమల బెడద తదితర సమస్యలను పరిష్కరించాలని సోమవారం కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి జీహెచ్‌ఎంసీ కమిషనర్ లోకేష్‌కుమార్, జీహెచ్‌ఎంసీ మేయర్ విజయలక్ష్మిని కలిసి వినతి పత్రాలు అందజేయగా ఎంటమాలజీ విభాగం అధికారులు వెంటనే స్పందించారు. మంగళవారం ఎంటమాలజీస్ట్ విభాగం అధికారులు బండ చెరువును పరిశీలించి కార్పొరేటర్ రాజ్యలక్ష్మీతో కలిసి పరిష్కార మార్గాలను చర్చించారు. చెరువులో హిటాచి మిషన్లు, జేసీబీతో గుర్రపుడెక్కను తొలగించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో చీఫ్ ఎంటమాలజిస్ట్ రాంబాబు, సీనియర్ ఎంటమాలజిస్ట్ దుర్గాప్రసాద్, అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ శ్రీనివాస్‌రెడ్డి, సూపర్‌వైజర్లు రామచందర్, గురుభూషణ్, కరాటే మహేష్, లాల్‌బానినగర్ అధ్యక్షుడు నరేష్, ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి,
వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు
మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220387